విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 16 ఏప్రిల్ 2025 8 పేజీలు

అన్నదాతలపై కూటమి ప్రభుత్వం

నిర్లక్ష్య ధోరణి

- రైతులను నట్టేట ముంచిన పాలకులు
- గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలం
- మార్క్ ఫెడ్ ఊసే మరిచారు..
- ఆక్వా రైతులకూ తీరని అన్యాయం
- ఒంగోలు భూ కబ్జాలపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి
- వైసీపీ ఒంగోలు నియోజకవర్గ ఇంఛార్జి చుండూరి రవిబాబు

విశాలాంధ్ర- ఒంగోలు : అన్నదాతల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందని వైసీపీ ఒంగోలు నియోజక వర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మిర్చి రైతులను నట్టేట ముంచిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మిర్చికి క్వింటాకు రూ. 25 వేలు గిట్టుబాటు ధర అందిస్తే, కూటమి ప్రభుత్వం మాత్రం రూ. 11వేల 5 వందల 40 రూపాయలు ప్రకటించిందని, అది కూడా ప్రస్తుతం అమలు కావటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మిర్చి క్వింటాకు వ్యాపారులు కేవలం 6 నుండి 7వేలు వరకు మాత్రమే ఇస్తున్నారన్నారు. రైతులు మిర్చిని నగదు ఇచ్చి కోల్డ్ స్టోరేజ్లలో నిలువ చేసేందుకు ఇష్టపడట్లేదన్నారు. కనీసం కూలీల కూలి కూడా రాదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్క్ ఫెడ్‌కు నిధులు కేటాయించి మార్కెట్లో పోటీ తత్వం పెంచకుండా కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తుందని దుయ్యబట్టారు. అలాగే పొగాకు ధరలు కూడా గణనీయంగా పడిపోయాయన్నారు. వాతావరణ పరిస్థితులు కారణంగా పొగాకు తగిన స్థాయిలో దిగుబడి కాలేదన్నారు. గతంలో మిగతా 2 లో ...

గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : గృహ నిర్మాణాలలో లక్ష్యాల మేరకు అధికారులు పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలపై ఆ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పేదలకు మంజూరు చేస్తున్న పక్కా గృహాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.లక్ష్యాల సాధనలో నిర్లిప్తంగా ఉండరాదన్నారు. పక్కా గృహాల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను లబ్ధిదారులు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గృహాల నిర్మాణాలలో చీరాల డివిజన్ పురోగతి లేకపోవడంపై సంబంధిత డిఈని ప్రశ్నించారు. గృహాలు మంజూరైన వారికి ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పించాలన్నారు. పక్కా గృహాలు కావాలని తాజాగా నిర్వహించిన సర్వేలో 13 వేల మంది ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ఆయన చెప్పారు. అర్హులైన వారందరికీ గృహాలు మంజూరయ్యేలా కుల, ఆదాయ, నివాస, పొజిషన్ ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు తక్షణమే మిగతా 2 లో ...

క్రికెట్ బెట్టింగ్‌లను ప్రోత్సహిస్తే ఉపేక్షించం

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : యువతను క్రికెట్ బెట్టింగ్‌లకు ప్రోత్సహించే వారిని ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని హోటల్‌లు, లాడ్జ్‌లు, రిసార్ట్స్, దాబాలు, రెస్టారెంట్‌లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కొత్త వ్యక్తులు, అనుమానితులను విచారించారు. బస చేసే ప్రతి ఒక్కరి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు తెలిపి పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని హోటల్‌లు, లాడ్జిలు, రిసార్ట్స్, దాబాలు, రెస్టారెంట్‌లను రాత్రి పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది స్వార్థపరులు వారి స్వలాభం కోసం యువతను బెట్టింగ్ ఊబిలోకి లాగే అవకాశం ఉందన్నారు. అటువంటి వారు ప్రధానంగా లాడ్జిలు, హోటల్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, దాబాలను అడ్డాలుగా చేసుకొని వారి కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారి కార్యకలాపాలను కట్టడి చెయ్యాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ తనిఖీలను నిర్వహించడం జరిగిందన్నారు. హోటల్లు, లాడ్జిలు, రిసార్ట్స్‌లలో బస చేయడానికి వచ్చే వారి యొక్క గుర్తింపు కార్డులను తనిఖీ చేసి వారి వివరాలను రికార్డులలో నమోదు చేసుకోవాలన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లు ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం ఉన్న యెడల సంబంధిత పోలీసులకు (లేదా) డయల్ 100/112 నెంబర్‌లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన గుంటి గంగ తిరునాళ్ల

- ఆరు విద్యుత్ ప్రభల ఏర్పాటు
- ఆయా పార్టీల ప్రభల నుండి నాయకులు కార్యకర్తలను ఉత్తేజ పరస్తూ సందేశాలు
- 2లక్షల మంది భక్తుల సందర్శన

విశాలాంధ్ర - తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారి జాతర సోమవారం రాత్రి కోతిహలంగా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాల నుండి కూడ లక్షల్లో భక్తులు అమ్మవారిని దర్శించికుని మొక్కులు తీర్చుకున్నారు. ఆరు విద్యుత్ ప్రభల ఏర్పాటు చేయగా, నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రభలు దేవాలయానికి రెండు వైపుల ఉండటంతో భక్తులు ఆయా ప్రభల వద్దకు అధిక సంఖ్యలో వెళ్లారు. ఎక్కువ సమయం ఆయా ప్రభల వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. జెడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, పార్లమెంటు ఇన్చార్జి చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి టిడిపీ దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్లు, కాంగ్రెస్పార్టీ రాష్ట్ర మీడియా చైర్ పర్సన్ ఎన్ తులసి రెడ్డి, అధికార ప్రతినిధి షేక్ సైదా, మాజీ ఎమ్మెల్యే, అధికార ప్రతినిధులు మస్తాన్ వలి, షేక్ సైదా, అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల చైర్మన్, దర్శి నియోజక వర్గ ఇన్చార్జి కైపు క్రిష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీర బ్రహ్మం లు ఆయా పార్టీల ప్రభల మీద నుండి ప్రజలకు కార్యకర్తలను ఉద్దేశించి వారిని ఉత్తేజ పరస్తూ సందేశం ఇచ్చారు. ఆయా పార్టీల మండల నాయకులు అధినాయకులతో ఘన స్వాగతం పలికారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఆయా ప్రభలపై నిర్వాహకులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మిగతా 2 లో ...

17న సత్యమూర్తి స్మారక సభ

- దళిత నేత నీలం

విశాలాంధ్ర-ఒంగోలు : నీల్, లాల్ విప్లవ మూర్తి, పీపుల్స్ వార్ వ్యవస్థాపకుడు కేజీ సత్యమూర్తి స్మారక సభ ఈనెల 17న దళిత బహుజనులు జరుపుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నేలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. కుల పీడనకు వ్యతిరేకంగా అగ్రకుల అరాచకాలకు భూస్వామ్య పెట్టుబడిదారి దోపిడి విధానాలను నిరసిస్తూ దళితుడైన కేజీ సత్యమూర్తి పీపుల్స్ వార్ నక్సలైట్ పార్టీని స్థాపించిన వారిలో ఒకరన్నారు. ఉపాధ్యాయ వృత్తి లో నుంచి ఈ దేశంలో వేళ్ళునుకున్న బూర్జువ ఫ్యూడల్ రాజకీయ నిరంకుశ విధానాలపై వర్గ పోరాటమే మార్గమని నమ్మి ఆచరించిన వాడు కేజీ సత్యమూర్తి అన్నారు. తన జీవితకాలమంతా విప్లవ పందాలోనే కొనసాగిన సత్యమూర్తి విప్లవ పార్టీలో కూడా కొనసాగుతున్న కుల వివక్షను వ్యతిరేకించాడన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

జిల్లా ఉపాధ్యక్షుడిగా అన్నపరెడ్డి చిన్న ఆదిరెడ్డి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా సంతనూతలపాడు మండలం ఎండ్లూరు వీఆర్వో పనిచేస్తున్న అన్నపురెడ్డి చిన్న ఆదిరెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆదిరెడ్డి జిల్లా వీఆర్వోల సంఘం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులైన ఆదిరెడ్డిని మంగళవారం సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం నందు జరిగిన ఒక కార్యక్రమంలో మండల వీఆర్వోలు సంఘం అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు పలువురు వీఆర్వోలు ప్రత్యేకంగా అభినందించారు.

కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షుడిని సన్మానించిన అప్పిశెట్టి

విశాలాంధ్ర-గిద్దలూరు : కర్నూలు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నీలకంఠంను పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆయన విజయవాడ నుంచి కర్నూలుకు వెళ్తూ మార్గమధ్యంలోని గిద్దలూరులో ఆగి బిజెపి నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీ చేస్తున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు కొప్పురప్పు నాగేశ్వరావు, పలువురు బిజెపి నాయకులు ఆయనను కలిశారు.

పోషణ పక్వాడ పక్షోత్సవాలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువులో మంగళవారం పోషణ పక్వాడ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా పుల్లలచెరువు సెక్టార్ 1 సచివాలయంలో పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలకు అలాగే ఆశాలకు, వంటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన తల్లులకు మన పరిసరాల్లో చవకగా లభించే కొర్రలు వరిగలు సజ్జలు రాగులు జొన్నలు హరికలు వంటి చిరుధాన్యాలు తినడం వలన ఆరోగ్యం మెరుగుపడుతుందని అదే విధంగా ఉభకాయం తగ్గించవచ్చని రక్తహీనతను అధిగమించవచ్చని, అదేవిధంగా పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఏ విటమిన్ పుష్కలంగా ఉండే క్యారెట్, బీట్రూట్, గుడ్లు, పాలు ఆహార వార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఇంజనీర్ అసిస్టెంట్ పద్మజ, ఎం నాగ కుమారి, కే బేబీ రాణి, పద్మాబాయి, సుజాత పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-చీమకుర్తి : బడి ఈడు పిల్లలు నూటికి నూరు శాతం బడిలోనే వుండాలని, అందుకనుగుణంగా అధికారులు కృషి చేయాలనిజిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి మండలం, పి. నాయుడుపాలెం గ్రామ సచివాలయంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్, ట్రాన్సిషన్, డ్రాప్ అవుట్స్ కి సంబంధించి విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని, మండలంలో ఎన్రోల్మెంట్, డ్రాప్ అవుట్స్ వివరాలను పాఠశాలల వారీగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో బడి ఈడు పిల్లలు నూటికి నూరు శాతం బడిలోనే వుండాలని, అందుకనుగుణంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్, ట్రాన్సిషన్, డ్రాప్ అవుట్స్కి సంబంధించి మండల స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలకు అవగాహన కల్పించడం, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములు చేసి ఎన్రోల్మెంట్ శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. 5 సంవత్సరాలు నిండిన అంగన్ వాడి పిల్లలందరినీ 1వ తరగతి నందు చేర్పించడం, దిగువ తరగతి నుండి ఎగువ తరగతికి ప్రమోషన్ చేయడం, డ్రాప్ అవుట్ అయి బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించడం తదితర విషయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేయు విధానంను ఐసిడిఎస్ సిబ్బంది డెమో చేయగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, మండల విద్యా శాఖాధికారులు, ఐసిడిఎస్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జరుగుచున్న వాట్సప్ గవర్నెన్స్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ పరిశీలించారు. సచివాలయ సిబ్బంది తో కలిసి జిల్లా కలెక్టర్ స్వయంగా పి. అనిత ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ముఖ్య ఉద్దేశ్యం ను దాని వలన కలుగు లాభాలను స్వయంగా వివరించడం జరిగింది.

అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదువుతూ పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ చూపిన బాలికలకు మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున మంగళవారం స్థానిక ఏకేవీకే కాలేజీలో జరిగిన స్కాలర్ షిప్పుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టరు మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పిస్తూ ప్రతిభ కలిగిన బోధనా సిబ్బంది ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు చెప్పారు. విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకువస్తున్నట్లు తెలిపారు.

గుంటి గంగ తిరునాళ్ల

(మొదటిపేజీ తరువాయి)

అలరించారు. గతంలో కన్నా భిన్నంగా కొంచెం హుసారుగా పాటలు పాడుతూ లయ బద్ధంగా అనుకరించటంతో ప్రజలు ప్రభల వద్దకు వెళ్లి ఆసక్తిగా తిలకించారు.

గుంటి గంగా తిరునాళ్ల హుండీ ఆదాయం రూ.7,42,158

గుంటి గంగా భవాని తిరునాళ్ల సందర్భంగా అమ్మవారికి భక్తుల సందర్శన వలన వచ్చిన హుండీ ఆదాయం రూ.7,42,158లని ఆలయ ఈఓ వాసు తెలిపారు. హుండీ ఆదాయాన్ని సిబ్బంది లెక్కించారు. భక్తుల తాకిడి పెరిగినప్పటికీ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అమ్మవారి దర్శన ఏర్పాట్లను దేవాదాయ శాఖ చేయటం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేసారు. కమిటీ చైర్మన్, కొసనా గురు బ్రహ్మం జె పంగులూరు గ్రూపు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి యూ శ్రీనివాసరావు, పూజారులు భక్తులకు సౌకర్యాలు కల్పించటంతో శ్రమించారు.

పురోగతి సాధించాలి

(మొదటిపేజీ తరువాయి)

మంజూరు చేయాలని ఆదేశించగా 15,321 మంది ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులను ఎంపిక చేయగా 3,576 మందికి గృహాలను మంజూరు చేశామన్నారు.ప్రభుత్వం నుంచి అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నప్పటికీ ఎందుకు నిర్మించు కోవడంలేదని అధికారులను నిలదీశారు.మార్టూరు మండలంలో 532 పక్కా గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా,ఇప్పటి వరకు 31 గృహాలు మాత్రమే నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు.పురోగతి 5.39 శాతంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.బాపట్ల మండలంలో 1,121 గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా,52 పూర్తి చేయడం ఏమిటన్నారు.సాధించిన లక్ష్యం 4.40 శాతం ఉండడం ఏమిటన్నారు.లబ్ధిదారులకు బిల్లులు సమస్యలు రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. గృహ నిర్మాణాలలో ప్రతివారం పురోగతి కనిపించాలన్నారు.పిఎంఎవై గ్రామీణ్లో చీరాల డిఈ పనితీరు సరిగా లేదన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలలో చెరుకుపల్లి, కారంచేడు, చుండూరు, ఇంకొల్లు, పర్చూరు, వేటపాలెం మండలాలలో పురోగతి లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. గడిచిన 40 రోజులుగా ఆ మండలాలలో ఒక్క మరుగుదొడ్డి నిర్మించలేకపోవటం ఏమిటని నిలదీశారు. ఇంజనీరింగ్ అధికారులు పద్ధతి మార్చుకొని పనిచేయాలని హెచ్చరించారు. పునాది దశ,లెంటల్,స్లాబ్,నిర్మాణం పూర్తి దశలో ఉంటే ప్రతి వారం రోజులకు పురోగతి కనిపించాలన్నారు. అలా లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. అద్దంకి, చీరాల, చినగంజాం మండలాలలో గృహ నిర్మాణ పనులు జరగకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలలో గృహ నిర్మాణాలు, ధ్రువీకరణ పత్రాల జారీ, బిల్లుల చెల్లింపులు, తదితరమైన వాటిపై ప్రతి వారం లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ మేరకు పని చేయాలన్నారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వర్లు, డిఈలు, ఏఇలు పాల్గొన్నారు.

నిర్లక్ష్య ధోరణి

(మొదటిపేజీ తరువాయి)

ఎకరాకు 10 క్వింటాళ్ల మేర వస్తే, ప్రస్తుతం కేవలం 6 నుండి 7 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి అవుతుందన్నారు. కల్తీ విత్తనాలు కారణంగా ఈ ఏడాది రైతులు మూడు దఫాలు పొగాకు నాట్లు వేశారన్నారు. పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. అయితే ప్రస్తుతం పొగాకు బొర్డు చేతకాని తీరు కారణంగా రోజుకు దాదాపు 20 పొగాకు బెల్లు నో బిడ్ పేరుతో వెనక్కి పంపుతున్నారన్నారు. దీంతో రైతులు మానసికంగా ఒత్తిడికి గురై ఎంతో కొంత ధరకు అమ్ముకునేలా వ్యాపారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నా రన్నారు. ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ కు నిధులు కేటాయించి మార్కెట్ రంగంలోకి దించాలని డిమాండ్ చేశారు. ఇవే కాదు కందులు, మినుములు, జొన్న, శనగలకు కూడా గిట్టుబాటు ధరలు లేక రైతులు విలవిలలాడుతున్నారన్నారు. మరోపక్క ప్రభుత్వం రేషన్ లో కందిపప్పు ను మరిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. అలాగే ఆక్వా రైతులు విషయానికి వస్తే అధికారంలోకి రాకముందు ఓటమి ప్రభుత్వం ఇచ్చిన ఒక హామీని నిలబెట్టుకో లేదన్నారు. ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్ కు రూ. 1.50 ఎక్కడ అని ప్రశ్నించారు. అంతేకాదు మంచి విత్తనం, మంచి ఫీడ్ అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన తీరుగా శనగకు క్వింటాకు రూ. 1500 ప్రోత్సాహకం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

భూ కబ్జాలపై ఎమ్మెల్యే నోరు విప్పాలి

ఒంగోలు నగరంలో వరుసగా జరుగుతున్న భూ కబ్జాలపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రజలకు సమాధానం చెప్పాలని రవి బాబు డిమాండ్ చేశారు. వైసిపి హయాంలో భూకబ్జాలతో ప్రభుత్వం సిట్ వేసి అక్రమార్కులపై చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోటపై ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేశవరాజు కుంట సమీపంలో ఐదున్నర ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ చోద్యం చూస్తుందన్నారు. కొత్తగా ఆ భూమి పక్కనే మరో రెండు ఎకరాలను అక్రమార్కులు చదును చేశారని తెలిపారు.

అలాగే 16వ డివిజన్ పరిధిలోని అగ్రహారం వద్ద ఎకరా 20 సెంట్లు భూమి కబ్జాకు గురైందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అధికారులలో చలనం లేదని, అక్రమార్కుల ఆగడాలు తగ్గటం లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి మండలాధ్యక్షులు మన్నే శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు నారపరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపై హక్కులు మావే..

- పాస్ పుస్తకాలు, తగిన రికార్డులు చూపిస్తాం
- కావాలనే కొందరు తప్పుడు ప్రచారం
- వెల్లడించిన ముక్తి నూతలపాడు రైతులు

విశాలాంధ్ర-ఒంగోలు : అది మా భూమే, 1947 నుండి ఆ భూమి మా ఆధీనంలోనే ఉంది, పాసుబుక్కులతో సహా అన్ని రికార్డులు మా వద్ద ఉన్నాయి. మా భూమిపై ఎటువంటి అపోహలు వద్దు అంటూ ఒంగోలు మండలం ముక్తి నూతలపాడు గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. ఒంగోలు మండలం ముక్తినూతలపాడు గ్రామ సర్వేనెంబర్ 15/1 లో ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలపై వారు స్పందించి మీడియా సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు ఊదనగుంట హరిబాబు మాట్లాడుతూ సర్వే నెంబర్ 15/1లో 5 ఎకరాల 10 సెంట్లు భూమిని పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ ఖాదర్ నుండి 1947లో సూదనగుంట వెంకటసుబ్బయ్యకు విక్రయించారన్నారు. అప్పటినుండి ఆ భూమి మా స్వాధీనంలోనే ఉందన్నారు. మా ఆరుగురు అన్నదమ్ములు పంచుకోగా తల 85 సెంట్లు భూమి వచ్చిందన్నారు. అప్పటినుండి తాము పన్ను చెల్లించటం తో పాటుగా, సాగులో ఉన్నామన్నారు. సూదనగుంట కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ భూమిని బొల్లినేని అంజిబాబు అనే వ్యక్తికి కౌలుకు ఇవ్వడం జరిగిందని, ఆ భూముల ఆయన వ్యవసాయం చేసుకునేందుకు, పంటలను కాపాడుకునేందుకు చుట్టూ ఫెన్సింగ్ వేశారని తెలిపారు. అయితే కొంతమంది మీడియా వారు మా భూమి పై పలు రకాల కథనాలు ప్రచురించటం బాధాకరమన్నారు. మీడియా వారు తమన అడిగితే పూర్తిస్థాయి పత్రాలు అందజేసే వాళ్ళమని తెలిపారు. వాస్తవాలు తెలుసుకొని వార్తల రాయటం మంచిదని హితవు పలికారు. సూదులుకుంటా శేషయ్య మాట్లాడుతూ తాము ఏ రాజకీయ పార్టీ వారికి చెందిన వారము కాదని, కొన్ని దుష్టశక్తుల కారణంగా తమ భూమిపై అపోహలు వచ్చాయని తెలిపారు. తమ వద్ద అన్ని రకాల పత్రాలు భద్రంగానే ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా అనుమానం ఉంటే తమ వద్దకు వచ్చి పత్రాలు అడిగితే ఇస్తామని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో సూదనగుంట కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు వసూలు చేయండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పేరుకుపోయిన విద్యుత్ బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని దర్శి డివిజన్ విద్యుత్ ఈఈపీ శ్రీనివాసులు అన్నారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో అకాల వర్షాలు ఈదురు గాలులు వీస్తున్న సమయాలలో స్తంభాలు విరిగిపోవడం, వంగిపోవడం, తీగలపై చెట్లు పడడం వంటివి జరుగుతున్న సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. విద్యుత్తు వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఎవరికైనా అధిక లోడు ఉంటే 50 శాతం రాయితీ ఇస్తామని వినియోగదారుడు బిల్లులు చెల్లించుకోవాలన్నారు. సబ్ ఇంజనీర్ కే ఇమ్మానియేల్ బాబు, లైన్ మ్యాన్ పివి ఆంజనేయులు, పూసపాటి మధుబాబు, పోకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

17న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రేపు అనగా ఈనెల 17వ తేదీన గురువారం ఉదయం11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీపీ మురళీకృష్ణ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష జరుగుతుందని, ఈ సమావేశానికి జడ్పిటిసి ఎంపీటీసీ, సభ్యులు అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

విద్యార్థులను బడిలో చేర్పించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు మండల స్థాయి అధికారులు పనిచేయాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్రోల్మెంట్ స్పెషల్ డ్రైవ్, బంగారు బాల్యం కార్యక్రమాల పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారి దాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అంగన్వాడి సిబ్బందికి మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచడం బడి మధ్యలో మానేసిన విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించడం విద్యార్థులకు మంచి విద్యా సౌకర్యాలు అందించడం ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించడం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థులను బడిలో చేర్చే విధంగా ప్రోత్సహించడం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. బాలికలు ఉన్నత స్థాయికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలి కార్యక్రమంలో రామిరెడ్డి వెలుగు ఏపిఎం కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీరామ్ సుశీల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే చర్యలు

కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

విశాలాంధ్ర-పామూరు : ప్రభుత్వ అనుమతులు లేకుండా ఫైర్ క్రాకర్స్ విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ హెచ్చరించారు. మంగళవారం ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు, కనిగిరి డి.ఎస్.పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ పర్యవేక్షణలో కనిగిరి సబ్ డివిజన్ పరిధిలోని ఫైర్ క్రాకర్స్ గోడౌన్స్, షాప్సలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా లేదా పరిమితికి మించి ఫైర్ క్రాకర్స్ నిల్వ చేసినా, అమ్మినా అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే లైసెన్స్ దారిని మీద కేసు పెట్టి, షాప్ లైసెన్స్ రద్దు చేయిస్తామని హెచ్చరించారు.

కూలీలందరికీ పనులు కల్పించాలి

పీడీ జోసఫ్ కుమార్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలందరికీ పనులు కల్పించాలని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి జోసెఫ్ కుమార్ అన్నారు మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఉపాధి పథకం ద్వారా కూలీలందరికీ పని కల్పించి రోజుకు 7000 మంది కూలీలు పనిచేసేలా చూడాలనీ కొలతలలో తేడా లేకుండా ప్రమాణాలు పాటించాలని ఫారం పాండ్స్ పనులను హరితగతినపూర్తి చేయాలని, నీటితొట్లను కూడా నిర్మించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. కొలతల ప్రకారం పనులు చేయించేలా క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలని పనులకు రాని వారి పేర్ల మీద మస్టర్లు వేసి అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి సూచనలు సలహాలు చేశారు. ఏపీడీ లలిత కుమారి, ఎంపీడీవో డి ఈశ్వరమ్మ, ఏపీవో బుల్లెన్నారావు టెక్నికల్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్‌పై వెళుతూ డివైడర్ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సింగరాయకొండ : మంగళవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో సింగరాయకొండ బైపాస్ ఎమర్జెన్సీ లాండింగ్ పోలేరమ్మ గుడి వద్ద ఒంగోలు వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న మోటార్ సైకిల్‌పై వెళుతున్న వ్యక్తి డివైడర్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ చేరి చికిత్స పొందుతూ తెల్లవారుజామున చనిపోయినాడు. మృతుడి వివరాలు. షేక్ మహబూబ్ సుభాని సన్నాఫ్ మస్తాన్వలి కాగా, పెద్ద జాగర్లమూడి గ్రామము యద్దనపూడి మండలం ఇతను గూడూరులో హోటల్‌లో పనిచేస్తున్నట్లు చెపుతున్నారు. తన అమ్మవారి ఇంటికి వచ్చి తిరిగి గూడూరు వెళుతుండగా ప్రమాదం జరిగినది. ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషాకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం సిఎస్పురంలో వెలిగండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ఎల్ బ్రహ్మయ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రమైన ఆహారం అందించాలని ఆయన అన్నారు. డాక్టర్ ద్యుతి మాట్లాడుతూ స్త్రీ గర్భం దాల్చిన రోజునుండి వెయ్యి రోజులు తల్లి పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మరియు కమ్యూనిటీలోని వ్యక్తుల ఆహారపు అలవాటులో మార్పు రావాలని పోషక ఆహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని ఎన్నార్సికు పంపించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మండల విద్యాశాఖ జె ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యలో జరిగే మార్పులకు అనుగుణంగా ప్రతి అంగనవాడి కార్యకర్త బోధన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారమును తయారు చేసిన పదార్థాలను ఈ సమావేశంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఈఓ 2 కొండారెడ్డి ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం శామ్యూల్ ప్రధానఉపాధ్యాయులు మాలకొండయ్య ప్రాజెక్టు వెలుగు ఏపిఎం లక్ష్మీనారాయణ సెక్టార్ యాక్టి సూపర్వైజర్ సరళ రెడ్డి రజిని ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యాలయంలో సమగ్ర శిక్ష అభినయ బి వారి ఆధ్వర్యంలో వోకేషనల్ ఎడ్యుకేషన్ (ట్రైనర్ వై సిహెచ్ మల్లికార్జున 10వ తరగతి విద్యార్థులకు పుల్లలచెరువులోని గ్రామ సచివాలయంలో ఇంటర్న్ షిప్ 10 రోజులు నిర్వహించారు. సచివాలయ సిబ్బంది సత్యనారాయణ విద్యార్థులకు ఐటి ఐటియస్ భాగంలో 10 రోజులు శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, జాని భాషా తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వారికి ఒకేషనల్ ఏడుకేషన్ యొక్క ప్రాధాన్యత వివరించి మండలంలోని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ అవగాహన కల్పించడంతో పాటు ఉన్నత చదువులు చదవటానికి ఉపయోగపడతాయని తెలిపారు. జడ్ పి హెచ్ స్కూల్ హెచ్ ఎం వై శ్రీనివాసరెడ్డి సచివాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

డీజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని డీజీపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవన నిర్మాణంకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. డీజీపేట దగ్గరలో మైదుకూరు, సింగరాయకొండ 167బి జాతీయ రహదారి పక్కనే పీహెచ్‌సీకి భవన నిర్మాణంకు అనువైన స్థలాన్ని సోమవారం వారు పరిశీలించారు. ఇక్కడ పీహెచ్‌సీ మంజూరైతే గత పాలకులు నాలుగు సంవత్సరాలు అవుతున్నా కూడా స్థలం ఎంపిక చేయకపోవడంతో పీహెచ్‌సీ భవన నిధులు మంజూరు వెనక్కు వెళ్లిపోయాయని పేర్కొన్నారు. స్థలం ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. డీజీపేటలో పీహెచ్‌సీ ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రోగులకు సీఎస్‌పురం రాకుండా ఇక్కడే వైద్య చికిత్సలు చేయించుకోవచ్చని తెలిపారు. స్థలం ఎంపికకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు జయరాములు, ఎన్‌సీ మాలకొండయ్య, అట్లూరి రామకృష్ణం రాజు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

భైరవకోనలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల లక్ష్మి ప్రవీణ జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోనలోని భైరవేశ్వర స్వామిని, త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, నగరేశ్వర స్వామి దర్శించుకుని పూజలు చేశారు. ముందుగా జలపాతాన్ని వీక్షించి అనంతరం త్రిముఖ దుర్గా అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కార్యనిర్వహణాధికారి వంశీకృష్ణ రెడ్డి, ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు సూచనల ప్రకారం ఆలయ అర్చక బృందం వారికి అభిషేకం పూజలు, కుంకుమార్చన పూజలు చేసి దేవస్థానం శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం ఎస్ఐ శివకృష్ణారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహానికి రూ.10వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల పంచాయతీలోని ముత్రాసుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పందిళ్ళ వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి తెలుగుదేశం పార్టీ కొమరోలు మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ పదివేల రూపాయల ఆర్థికసహాయం చేసి ఆదుకున్నారు. తమ కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం చేసి తమ కుటుంబాన్ని ఆదుకొన్న తెలుగుదేశం పార్టీ కొమరోలు మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్‌కు పందిళ్ళ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

గంటలో ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ సుంకర సునీత అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశంహాలులో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మండల ప్రత్యేక అధికారి ఎంవి రమణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఆర్ జనార్దన్ మాట్లాడుతూ మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్, పంచాయతీరాజ్ ఏఈ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఏ హనుమాన్ బాబు, వెలుగు ఏపీఎం ఎం హనుమంతరావు, ఉపాధి ఏపీవో కే నాగరాజు, పశు వైద్యాధికారిని ఎం విజయలక్ష్మి, సిడిపిఓ సిహెచ్ భారతి, విద్యుత్ సబ్ ఇంజనీర్ కే ఇమ్మానియేల్ బాబు, మారెళ్ళ వైద్యాధికారి బి.మధు శంకర్, ఎన్ఎస్పి జేఈ ప్రసాద్ రెడ్డి, ఆయా శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ సుంకర సునీత మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఏ గ్రామంలోనైనా ఎన్ఎపి, జీవన్ మిషను ద్వారా త్రాగునీటి సరఫరాలో అవకాశం లేకుంటే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతు లను గుర్తించి వారికి నష్టపరిహారం అందేలా వ్యవసాయ శాఖ చొరవ చూపాలన్నారు. రైతులు పండించిన పంటలను కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మే విధంగా చూడాలన్నారు.

గంటలో ముగిసిన సర్వసభ్య సమావేశం

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గంటలోపే ముగించేశారు. 11గంట లకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా 12 గంటలకు ప్రారంభమై ఒంటిగంట 15 నిమిషాలకు ముగించేశారు. ఇదిలా ఉంటే కొందరు ప్రధాన శాఖల అధికారులు గైర్ హాజరైనారు. ఆయా శాఖల తరఫున సిబ్బంది తమ ప్రగతి నివేదికలను తెలియజేయకపోవడం ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి స్థాయిలో సభ నిర్వహించకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం కనిపిస్తోంది. కొంతమంది అధికారులు తమ ప్రగతి నివేదనలు చదవి వినిపించిన తరువాత సమావేశ హాలు నుండి వెళ్లిపోయారు. కార్యక్రమంలో జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నం రాజు, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-సిఎస్‌పురం : మండల కేంద్రంలోని సిఎస్పురంలో సోమవారం చలివేంద్రంను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ సిఎస్పురంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు ఎండలు ఎక్కువగా ఉన్నాయని మండల కేంద్రంలో సిఎస్పురం వచ్చే ప్రయాణికులు ప్రజలు చలివేంద్రమును ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీరామ్ పద్మావతి ఉపసర్పంచి పాములపాటి నరసయ్య మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ల నారాయణరెడ్డి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య టిడిపి నాయకులు నాగిశెట్టి చినమాల కొండయ్య చెరుకుపల్లి వెంకటరెడ్డి సోమిశెట్టి వెంకటేశ్వర్లు బత్తుల వెంకటాద్రి బత్తుల రమణయ్య పోకల రవిచంద్ర అట్లూరి రామకృష్ణంరాజు వడ్లమూడి నారాయణ కోసంకి వెంకట కొండయ్య బిటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందమూరి నగర్‌లో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధిలో గల నందమూరి నగర్‌లో ఇటీవల వీచిన ఈదురుగాల బీభత్సానికి విద్యుత్ స్తంభాలు విరిగి నేలకొరిగాయి. దీంతో స్పందించిన దర్శి డివిజన్ విద్యుత్ ఏడి డి కృష్ణారెడ్డి, ఏఈ టి అంకబాబు దగ్గరుండి జెసిబి సహాయంతో స్తంభాలు ఏర్పాటు చేయించారు. దీంతో రెండు రోజులుగా ఉన్న విద్యుత్ సమస్య తొలగిపోవడంతో గ్రామస్తులు విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర - కనిగిరి: జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మంగళవారం కనిగిరి అగ్నిమాపక సిబ్బంది సహకారముతో స్థానిక ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్, గ్యారేజ్ లో అగ్ని ప్రమాదములు జరగటానికి కారణాలు అలాగే వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి కరపత్రాలను అందజేశారు. కాశిరెడ్డి కాలనీ, చింతలపాలెం ఎస్సీ కాలనీలలోని ప్రజలకు గ్యాస్, ఎలక్ట్రికల్, ఆయిల్, అగ్ని ప్రమాదములపై తగు సూచనలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించి కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో కనిగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ షహనాజ్‌బేగంతో పాటు ఆర్టీసీ సిబ్బంది, అగ్నిమాపక అధికారి సిహెచ్ బంగారు బాబు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నట్లు కనిగిరి కేంద్ర అధికారి తెలియజేశారు.

పిల్లల భవిష్యత్తుకు అంగన్‌వాడీలే పునాది

విశాలాంధ్ర-పిసిపల్లి : పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలే పునాదని మహిళలు చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని గర్భిణులు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత బరువు లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటికి చెక్‌పెట్టి పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ మాసోత్సవంగా నిర్వహిస్తోందని ఎంపీడీవో ప్రభాకర్ శర్మ అన్నారు. మండలంలోని మంగళవారం పెద అలవలపాడు సెక్టార్ పరిధిలోని నేరేడుపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారిలో ఎక్కువగా నిరక్షరాస్యులు ఉండటంతో ఎలాంటి పోషకాహారం తీసుకోవాలో తెలియని పరిస్థితి దీంతో నెలంతా గర్భిణులు బాలింతలు, పిల్లలు ఎలాంటి ఆహారం తీసుకోవాలి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారులు సంజీవి శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా, ఎంపీడీవో ప్రభాకర్ శర్మ మండల విద్యాశాఖ అధికారులు సంజీవి శ్రీనివాసులు ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా నేరేడుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజని దేవి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ నేరేడుపల్లి సర్పంచ్ పల్లా మల్లికార్జునరావు, అంగన్వాడీ టీచర్లు రమణమ్మ, శిరీష నాగరత్నమ్మ ఆశీర్వాదం నిరోషా శ్రావణి రేవతి వెంకటలక్ష్మి విజయలక్ష్మి పద్మజ వైదేహి బాల కొండమ్మ భాగ్యలక్ష్మి ఎం ఎన్ హెచ్ పి వి విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీపీ ఆనందకుమారి

విశాలాంధ్ర - పర్చూరు : సంబంధిత శాఖల అధికారులు ప్రజల సమస్యలును ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ మేకా ఆనందకుమారి పేర్కొన్నారు.స్థానిక విద్యావనరుల కేంద్రం సమావేశం హాలులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది.ఎంపీపీ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అయ్యేటట్లు చూడాలన్నారు. ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ ఈ వేసవిలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రోజుకు రూ.300లు కూలి వచ్చే విధంగా పనులు చేయాల్సి ఉంటుందని తెలిపారు.ప్రజలకు వివిధ రకాల సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం తీసు కొచ్చిన మన మిత్ర యాప్‌ను ప్రజలకు అవగాహన కల్పించాలని ఇఒపిఆర్డి కే.సత్యనారాయణ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో రైతులు పొలాలకు భూసార పరీక్షలు నిర్వహించు కోవాలని చెప్పారు.రాయితీపై పచ్చి రొట్ట విత్తనా లైనా జనుము, జీలుగా, పిల్లి పెసర విత్తనాలను రైతులకు అందిస్తామని చెప్పారు.సొంత భూమిలో ఉన్న ప్రతి రైతులకు ప్రభుత్వం యూనిక్ ఐడి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏపిఎం రామకృష్ణ మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ ఎస్టీ డ్వాక్రా సభ్యులకు ఆటో స్కీమ్ అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఎంతమందికి అవసరమైతే అంత మందికి ఆటోలు సున్నా వడ్డీపై రుణాలు మంజూరు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర - పర్చూరు : పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పిం చాలని రైతుల స్థానిక బొమ్మల సెంటర్లో రాస్తా రోకో నిర్వహించారు ప్రభుత్వం స్పందించి పొగాకు రైతులను ఆదుకోవాలని పొగాకు గిట్టుబాటు వచ్చే విధంగా ఆయా కంపెనీలతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలిపారు. వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతులు పాల్గొన్నారు.

అనంతవరం బండోడి చెరువుకు జల కళ

విశాలాంధ్ర-యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో అనంతవరం గ్రామ టిడిపి నాయకులు గుదే తారక రామారావు,కొరటాల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో గ్రామం లోని బండోడి చెరువుకు బొప్పూడి లిఫ్ట్ ద్వారా తాగునీటిని పూర్తిస్థాయిలో నింపి వేసవిలో గ్రామ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చారు. రక్షిత నీటి సరఫరా పథకానికి నీరు అందించే చెరువు లో నీరు అడుగంటటంతో గ్రామ నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి గ్రామ నాయకులు తీసుకు వెళ్లగా ఆయన వెంటనే స్పందించి, చెరువును తాగునీటితో నింపాలని, అధికారులను ఆదేశిం చారు. గత 25 రోజుల నుండి రాత్రి పగలు అనే తేడా లేకుండా బొప్పూడి లిఫ్ట్ ద్వారా సుమారు 12 కిలోమీటర్ల నుంచి తాగునీటి చెరువును పూర్తి స్థాయిలో నింపి వేసవి నీటి సమస్యకు పరిష్కారం చూపించారు.తమ సమ స్యను సత్వరమే పరిష్కరించడం పట్ల గ్రామస్తులు ఎమ్మెల్యేకు గ్రామ నాయకు లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, నిమ్మల సాంబశివరావు, పోపూరి సాంబశివరావు, పోపూరి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండ అయ్యప్పస్వామి దేవస్థానంలో మంగళవారం 13వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చ కులు భాగవతుల కొండమాచార్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి సుప్రభాత సేవ పంచామృత అభిషే కాలు దివ్య మంగళ పుష్పలంకరణతో పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.భజన కార్యక్రమం నిర్వహిం చారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్ర మంలో దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, కమిటీ సభ్యులు దామ హనుమంత రావు, చెన్నుపాటి వీరాంజనేయులు పాల్గొన్నారు.

బ్రాహ్మణసేవా సమాఖ్య కార్యవర్గం మండల సభ్యులు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘసమాఖ్య రాష్ట్ర కార్య దర్శిగా రావూరి ఆంజనేయులు, మహిళా కార్యదర్శిగా బొమ్మిడి హరి ప్రియ, అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చావలి శ్రీధర్ శర్మ,కార్యదర్శిగా మల్లెల కృష్ణమూర్తి ఎన్నిక కాబడ్డారు. వీరందరూ మంగళవారం ఏలూ రులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు. బ్రాహ్మణ సమాఖ్య అభి వృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అర్చకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అర్చక సంఘం ఉపాధ్యక్షులు శ్రీధర్ శర్మ అన్నారు. సంఘ సభ్యు లను మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ నాయకులు తలశిల చిన్ని కొనకల్ల రవి కిరణ్ తదితరులు అభినందనలు తెలిపారు.

కారు బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

విశాలాంధ్ర- కొల్లూరు : కారు బోల్తా పడిన సంఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాల భారిన పడిన సంఘటన మండల కేంద్రం కొల్లూరు సమీపంలో చోటుచేసు కుంది. ప్రత్యక్ష సాక్షుల వివరాల మేరకు... సోమవారం అర్ధరాత్రి సమయంలో రేపల్లె వైపు నుంచి తెనాలి వైపు వెళుతున్న కారు అతివేగంగా ప్రయాణిస్తుండటంతో ప్రమాదకరమైన మలుపు వద్ద డ్రైవర్ కారును అదుపు చేయడంలో విఫలమయ్యాడు. అదుపుకోల్పోయిన కారు పంట పొలాలోకి దూసుకువెళ్లి బోల్తా కొట్టింది. ప్రమాదంలో పొన్నూరు ప్రాంతానికి చెందిన డ్రైవర్ పార్థసారథి స్వల్పగాయాలకు గురవడంతో 108 వాహనంలో తెనాలి వైద్యశాలకు తరలించారు.

ప్రభుత్వ వైద్యశాలకు ఫర్నీచర్ అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో ఆపరేషన్ థియేటర్లో అవసరమైన రూ.56 వేల విలువగల ఫర్నిచర్‌ను రేపల్లె మండలం పేటేరు గ్రామానికి చెందిన దాతలు కే.రామకృష్ణ, ఎం.లక్ష్మీనారాయణ, ఎన్వి సాంబశివరావు,ఎస్.సురేష్‌లు ఉదార స్వభావంతో ఆస్పత్రి ప్రధాన అధికారి డాక్టర్ సుధాకరంకు అందజేశారు.ఆస్పత్రిలో హెడ్ నర్స్‌గా పని చేస్తున్న ఝాన్సీరాణిని స్ఫూర్తిగా తీసుకొని దాతలకు ఈ విషయం తెలుపగా వారు వెంటనే స్పందించి ఆపరేషన్ థియేటర్లో రోగులకు అవసరమైన ఫర్నిచర్‌ను అందించారు.ఈ సందర్భంగా దాతలను వైద్యాధి కారులు సత్కరించారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఎక్సరే యూనిట్ ఉద్యోగి అన్నపూర్ణ,డాక్టర్ చైతన్యలను కూడా ఆసుపత్రి వైద్యులు నర్సులు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన అధికారి డాక్టర్ సుధాకర్,వైద్యులు పృథ్వి,కృష్ణ చైతన్య, స్టాఫ్‌నర్స్ ఝాన్సీరాణి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనాలు

విశాలాంధ్ర-పర్చూరు : సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవ సాయం వలన కలిగే లాభాలు, రసాయన వ్యవ సాయం వలన కలిగే అనార్థాలు గురించి తెలియజేయడం జరిగింది. రైతులు తమ స్వంత భూములలో కొంత భాగమైన రసాయిన ఎరువులు, పురుగు మందులు వాడకంగా పండించాలని కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ ంనకు కావాలసిన అన్ని రకాల కషాయాలు రైతులకు అందుబాటు ఉంచా లని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి కే.సుధీర్ బాబు మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయం చేయు రైతులను ఈ పంట నమోదు చేయుట ద్వారా గుర్తించి వారికి సరైన మార్కెటింగ్ సౌక ర్యాలు కల్పించేందుకు వ్యవసాయ సహాయకులు కృషి చేయాలన్నారు. ఏపీఎం మోహనరావు మాట్లాడుతూ మండల సమాఖ్య, గ్రామ సమాఖ్యల ద్వారా ఎక్కువ మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయము అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీమ రాజు, శ్రీనివాసరావు, మార్కెటింగ్, గ్రామవ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - అద్దంకి : అగ్నిమాపక శాఖ వారోత్స వాలలో భాగంగా మంగళ వారం స్థానిక ఆర్టీసీ బస్టాం డ్‌లో ప్రయాణికులకు, ప్రజ లకు అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అద్దంకి అగ్నిమాపక శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ప్రయాణికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి జి.వెంకట్‌రావు, రామస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు కుట్టు శిక్షణ

విశాలాంధ్ర - కొరిశపాడు : రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధిలో భాగంగా మహిళలందరూ స్వశక్తితో ఆదాయ వనరులను పెంచుకుంటూ ఉండే దుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఈ ఉచిత శిక్షణను ఉప యోగించుకోవడంపై దృష్టి పెట్టాలని ఎంపిడిఓ ఆర్. రాజలక్ష్మి కోరారు. బుధవారం మేదరమెట్లలోని రైతు భరోసా కేంద్రంలో మండల స్థాయి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా అన్ని సచివాలయలలో నమోదు చేసుకున్న 130 మంది దరఖాస్తుదారులు వారి అర్హతలను పరిశీలించి మొదటి విడత 72 నందిని ఎంపికచేసి మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి తదుపరి ఉచితంగా కుట్టు మిషన్ కూడా అందజేయబడుతుందని రాజ్యలక్ష్మి తెలిపారు.

బాలామృతం చిన్నారులకు పౌష్టికాహారం

విశాలాంధ్ర - యద్దనపూడి : అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందించే బాలా మృతం, మంచి పౌష్టికాహారం అని ఐసీడీఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుజాత అన్నారు.పోషణ పక్వాడ కార్యక్రమం భాగంగా యద్దనపూడి సచివాలయం పరిధిలో వడ్డెర కాలనీ అంగన్వాడీ కేంద్రం వద్ద పోషణ్ పక్వాడాలో భాగంగా అంగన్వాడీ కేంద్రల వద్ద చిన్నారులకు అందించే బాలామృతం గురించి తల్లులకు వివరించారు.తల్లి పాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి.రేణుకా దేవి, గ్రామ మహిళా పోలీస్ జ్యోతి,ఏఎన్ఎం షేక్ షకీలా భాను, అంగన్వాడీ కార్య కర్తలు ఎన్.దేవరాణి, టి.రమా, పి.నాగమ్మ, బి.మేరి, ఆషా వర్కర్ వి.వాణి, అంగన్వాడీ హెల్పర్ జి.చిలకమ్మ, గర్భవతులు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీలలిత సహస్రనామ స్తోత్ర పారాయణం

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణం లోని కన్యకా పరమేశ్వరి వాసవి అమ్మవారి దేవస్థానంలో మంగళ వారం సకల మానవాళి సంతోషల కోసం మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రీలలిత సహస్రనామ స్తోత్ర పారా యణాన్ని పఠనం చేశారు. శ్రీదేవి ఖడ్గమాల పారాయణం నిర్వహించారు.వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి స్వర్ణ సుబ్బారావు వాసవి మాతకు అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com బుధవారం 16 । ఏప్రిల్ । 2025

ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

– డీఎల్డీఓ కుమారస్వామి

విశాలాంధ్ర – పిట్టలవానిపాలెం : ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని డీఎల్డీఓ కుమారస్వామి అన్నారు. మండలం లోని చందోలు గ్రామ సచివాలయంను మంగళవారం అయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీలలో రికార్డుల నిర్వహణ పక్కగా సరిగ్గా ఉండాలన్నారు.గ్రామాల అభివృద్ధికి ఆయువు పట్టు అయినటువంటి ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలన్నారు.ఇంటి పన్నుల వసూలుపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని,అందుకోసం ప్రణాళికలు వేసుకొని వేగవంతంగా వసూలు చేయాలని సూచించారు.అలాగే ప్రతి రోజు గ్రామాలలో పారిశుధ్య కార్మికులతో పక్కగా పారిశుధ్య పనులు చేయించాలని, చెత్త వాహనం ద్వారా ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, పారిశుధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని డీఎల్డీఓ సూచించారు. ఆయన వెంట ఇంచార్జి ఎంపీడీవో,ఈఓపీఆర్డీ ఎలీషాబాబు, సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి,పంచాయతీ కార్యదర్శి సుజాత ఉన్నారు.

అగ్ని ప్రమాదాలు నివారణపై అవగాహన

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : అగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా రెండవ రోజు బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, బస్సు స్టేషన్,రైల్వే స్టేషన్, సినిమా ధియేటర్‌లలో కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదములు జరుగుటకు గల కారణాలు నివారణ పద్ధతులు అగ్నిమాపక అధికారి వై.వెంకటేశ్వర రావు తెలిపారు.ప్రమాదం జరిగినప్పుడు తెసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించి వాటర్ డెమో నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

దాతలు సహాయం మరువలేనిది

విశాలాంధ్ర – యద్దనపూడి : దాతల చేయూత మరువలేనిదని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పూనూరు గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన రాటకొండ వరదబాబు ధర్మపత్ని పద్మజలు,కీ.శే రాటకొండ సాంబయ్య ధర్మపత్ని వెంకాయమ్మ జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.50వేల విలువగల మైక్, సౌండ్ సిస్టమ్ రెండు ఇనుప బీరువాలు పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు దాతల చేయూత అభినందనీయమని వారిని అభినందించారు. ప్రధానోపాధ్యాయులు అబ్బరాజు మల్లికార్జన శ్రీనివాసరావు,గ్రామ వైద్యులు శ్రీదేవి బాధనాచారులు, దరువురీ చౌదరి,రాటకొండ కోటేశ్వరరావు, రాటకొండ బాబు,శ్రీజెట్టి అమ్మయి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టేలా చర్యలు

విశాలాంధ్ర – బాపట్ల : బాల్య వివాహాలను అరికట్టేలా అంగన్వాడీ కార్యకర్తలు చురుగ్గా వ్యవహరించాలని సిడిపిఓ లక్ష్మీపార్వతి అన్నారు.బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో పాఠశాల విద్యా శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు.లక్ష్మీపార్వతి మాట్లాడుతూ 60 నెలల లోపు బాలబాలికలను పాఠశాలకు ప్రవేశాలు ఇప్పిం చేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బడులలో విద్యనభ్యసిస్తున్న బాలబాలిక లను ప్రైవేటు పాఠశాలల వైపు మరలకుండా చూడాలన్నారు. సదస్సులో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి నిరంజన్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – బాపట్ల : కాకుమాను మండలం కొండపాటూరు గ్రామంలో వేంచేసి ఉన్న కొండపాటూరు పోలేరమ్మ దేవస్థానంలో కుటుంబ సమేతంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ దేవస్థానంకు చేరుకోవడంతో పూర్ణకుంభంతో ఆలయ ధర్మకర్తలు అధికారులు స్వాగతం పలికారు.

కొత్తపాలెం అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర – మార్టూరు : కొత్తపాలెం గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో గ్రామ సర్పంచ్ పాలపర్తి బూసిరెడ్డి కొమరగిరి చెంచయ్యతో పాటు పలువురు గ్రామ స్తులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వం కలిశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామంలో సమస్యలను దశలవారిగా పరిష్కరించా లని కోరారు.దీనికి స్పందిం చిన ఎమ్మెల్యే ఏలూరి కొత్తపాలెం గ్రామ సమగ్ర అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.గ్రామంలో సమస్యల పరిష్కారా నికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మా ణానికి చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామంలో విద్యుత్ లైన్ల పునరుద్ధరణ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతామన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ కోచింగ్

విశాలాంధ్ర – అద్దంకి : డీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ అభ్యర్థులకు ప్రభుత్వం ఉచిత ఆన్లైన్ కోచింగ్ అవకాశం కల్పించి నట్లు ఎంపీడీవో బి.సింగయ్య మంగళవారం తెలిపారు.కుల ధ్రువీకరణ పత్రం, టిటిసి మార్క్ లిస్ట్,టెట్ మార్క్ లిస్ట్,ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్‌తో దరఖాస్తులను పూర్తి చేసి రెండు పాస్పోర్ట్ ఫోటోలను జత చేసి జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి బాపట్ల వారికి పంపించాలని ఎంపీడీవో కోరారు.పూర్తి వివరాలకు 9963633578 నంబర్ను సంప్రదించాలన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంగన్వాడీలో పోషణ పక్షోత్సవాలు

విశాలాంధ్ర – రేపల్లె : చిన్నారులకు పాలు, గుడ్డు, పోషక ఆహారంగా ఇస్తూ పిల్లల ఎదుగుదలకు,రాగి జావా అందించాలని సిడిపిఓ సుచిత్ర అంగన్వాడీ కార్య కర్తలకు, తల్లిదండ్రులకు విన్నవించారు.పోషణ పక్షోత్సవాలులో భాగంగా మంగళవారం రేపల్లె మున్సిపాలిటీలోని గురువు రోడ్ అంగన్వాడీ సెంటర్ నందు పాల్గొని తల్లుల్లకు 1000 రోజుల సంరక్షణ గురుంచి అవగాహన కల్పించటం జరిగింది. కార్యక్రమంలో సూపర్ వైజర్ శివ జ్యోతి,అంగన్వాడీ కార్యకర్త అనిత,తల్లుల్లు పాల్గొన్నారు.

సోలార్ సిస్టంపై డ్వాక్రా సంఘాలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : గృహ సముదాయాలకు సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ అవసరాలు అందించు అంశమై డ్వాక్రా సంఘాలకు అవగాహన కార్యక్రమాని మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి అధ్యక్షతన సమా వేశం నిర్వహించారు.బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో ధ్రువ సోలార్ పవర్ వారు ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ పథకం ద్వారా 25 సంవత్సరాల సోలార్ లైఫ్‌తో నెలకు 360 సోలార్ యూనిట్లను ఉత్పత్తి చేయడం ద్వారా కరెంట్ బిల్లును ఆదా చేసుకోవచ్చని ధ్రువ సోలార్ పవర్ ప్రతినిధులు మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు.రూ.20వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తే సోలార్ సిస్టం ఇన్స్టాల్ చేస్తారని తదుపరి బ్యాంకు ద్వారా లోన్ రూ.1.80వేలు మంజూరు చేస్తారన్నారు.45రోజులు తరవాత, రూ.78 వేలు సబ్సిడీ వస్తుందని ఈ పెట్టుబడి మొత్తాన్ని నెలసరి ఈఎంఐ వాయిదాల పద్ధతిలో చెల్లింపు చేయవచ్చన్నారు. మెప్మా సీయంయం నర్రా సుబ్రహ్మణ్యం, మెప్మా సిబ్బంది,స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర – అద్దంకి : అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి బుధవారం పట్టణంలోని గానుగపాలెం సచివాలయంలో శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు.ఉదయం 72 మందికి సాయంత్రం 72 మందికి శిక్షణ ఉంటుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పారదర్శకంగా బదిలీలు చేయాలి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ సైనికులు సైనికుల సతీమణులకు ఉద్యోగ బదిలీల విషయంలో ప్రిఫరెంషియల్ కేటగిరి కింద హెూమ్ స్టేషన్‌కు దగ్గరగా బదిలీలు చేపట్టాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రిఫరెంషియల్ కేటగిరి ప్రకారం తీసుకోకుండా సాదారణ బదిలీలుగా మాజీ సైనికులను సైనికుల భార్యలను పరిగణిస్తే,బోర్డర్లలో విధులు నిర్వహిస్తున్న సైనికుడు దూరంగా ఉండటం ఇంటికి దగ్గరగా ఉండవలసిన సైనికుని భార్య కూడా దూరంగా బదిలీ అవ్వటం వలన సైనికుల కుటుంబాలలో అనేక సమస్యలు తలెత్తుతాయన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మనసుతో ఆలోచించి ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ సైనికులకు సైనికుల కుటుంబ సభ్యులకు బదిలీల విషయంలో ప్రిఫరెంషియల్ కేటగిరి కింద మాత్రమే బదిలీలు చేయాలని కోరారు. గతంలో మాజీ సైనికుల నుంచి ఉపాధ్యాయులుగా రీ ఎంప్లాయ్ అయిన యూనియన్ సభ్యులు వైజాగ్ నావికా మాజీ సైనికులు విద్యాశాఖ మంత్రికి ఈ విషయంపై ఇచ్చిన అర్జీలను సానుకూలంగా తీసుకొని ఉపాధ్యాయుల బదిలీల విషయంలో మాజీ సైనికులకు సైనికుల కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు కోరారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర – చెరుకుపల్లి : చెరుకుపల్లి గ్రామ దేవత పోలేరమ్మ తిరునాళ్లు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానాన్ని ఆలయ అధికారులు, గ్రామ కమిటీ సభ్యులు సుందరంగా అలంకరించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. తెల్లవారు జాము నుండే భక్తులు తండోపతండా లుగా అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకుమలు సమర్పించుకు న్నారు. దేవస్థాన ప్రాంగణంలో కాపు సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు.మండు టెండలో గుడికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు కమిటీ సభ్యులు ఈ ఏర్పాటు చేయటం అభినందనీయమని భక్తులు అభినందించారు.మధు టింబర్ డిపో యజమాని అమ్మవారికి వెండి ఛత్రము, వెండి చీర, సింహాసనము సమర్పించారు. కాపు సంఘ సభ్యులు యేల్లెల రజినీకాంత్, తోట తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమం నిర్వహించిన డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర – పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం చందోలు,ఇంటూరు,కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న ఏఎన్ఎంలు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్సలు, ఆర్సిహె చ్‌లు, హెచ్ఎంఐఎస్‌లకు సంబంధించి నిర్వహించిన రిబరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి వై.విజయమ్మ పాల్గొన్నారు.ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com బుధవారం 16 । ఏప్రిల్ । 2025

ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

– డీఎల్డీఓ కుమారస్వామి

విశాలాంధ్ర – పిట్టలవానిపాలెం : ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని డీఎల్డీఓ కుమారస్వామి అన్నారు. మండలం లోని చందోలు గ్రామ సచివాలయంను మంగళవారం అయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీలలో రికార్డుల నిర్వహణ పక్కగా సరిగ్గా ఉండాలన్నారు.గ్రామాల అభివృద్ధికి ఆయువు పట్టు అయినటువంటి ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలన్నారు.ఇంటి పన్నుల వసూలుపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని,అందుకోసం ప్రణాళికలు వేసుకొని వేగవంతంగా వసూలు చేయాలని సూచించారు.అలాగే ప్రతి రోజు గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులతో పక్కగా పారిశుద్ధ్య పనులు చేయించాలని, చెత్త వాహనం ద్వారా ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, పారిశుద్ధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని డీఎల్డీఓ సూచించారు. ఆయన వెంట ఇంచార్జి ఎంపీడీవో,ఈఓపీఆర్డీ ఎలీషాబాబు, సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి,పంచాయతీ కార్యదర్శి సుజాత ఉన్నారు.

అగ్ని ప్రమాదాలు నివారణపై అవగాహన

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : అగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా రెండవ రోజు బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, బస్సు స్టేషన్,రైల్వే స్టేషన్, సినిమా థియేటర్లలో కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదములు జరుగుటకు గల కారణాలు నివారణ పద్ధతులు అగ్నిమాపక అధికారి వై.వెంకటేశ్వర రావు తెలిపారు.ప్రమాదం జరిగినప్పుడు తెసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించి వాటర్ డెమో నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

దాతలు సహాయం మరువలేనిది

విశాలాంధ్ర – యద్దనపూడి : దాతల చేయూత మరువలేనిదని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. మండల లోని పూనూరు గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన రాటకొండ వరదబాబు ధర్మపత్ని పద్మజలు,కీ.శే రాటకొండ సాంబయ్య ధర్మపత్ని వెంకాయమ్మ జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.50వేల విలువగల మైక్, సౌండ్ సిస్టమ్ రెండు ఇనుప బీరువాలు పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు దాతల చేయూత అభినందనీయమని వారిని అభినందించారు. ప్రధానోపాధ్యాయులు అబ్బరాజు మల్లికార్జున శ్రీనివాసరావు,గ్రామ వైద్యులు శ్రీదేవి బాధనాచారులు, దరువూరి చౌదరి,రాటకొండ కోటేశ్వరరావు, రాటకొండ బాబు,శ్రీజెట్టి అమ్మయి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టేలా చర్యలు

విశాలాంధ్ర – బాపట్ల : బాల్య వివాహాలను అరికట్టేలా అంగన్వాడీ కార్యకర్తలు చురుగ్గా వ్యవహరించాలని సిడిపిఓ లక్ష్మీపార్వతి అన్నారు.బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్లో పాఠశాల విద్యా శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు.లక్ష్మీపార్వతి మాట్లాడుతూ 60 నెలల లోపు బాలబాలికలను పాఠశాలకు ప్రవేశాలు ఇప్పిం చేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బడులలో విద్యనభ్యసిస్తున్న బాలబాలిక లను ప్రైవేటు పాఠశాలల వైపు మరలకుండా చూడాలన్నారు. సదస్సులో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి నిరంజన్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – బాపట్ల : కాకుమాను మండలం కొండపాటూరు గ్రామంలో వేంచేసి ఉన్న కొండపాటూరు పోలేరమ్మ దేవస్థానంలో కుటుంబ సమేతంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ దేవస్థానంకు చేరుకోవడంతో పూర్ణకుంభంతో ఆలయ ధర్మకర్తలు అధికారులు స్వాగతం పలికారు.

కొత్తపాలెం అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర – మార్టూరు : కొత్తపాలెం గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో గ్రామ సర్పంచ్ పాలపర్తి బూసిరెడ్డి కొమరగిరి చెంచయ్యతో పాటు పలువురు గ్రామ స్తులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వం కలిశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామంలో సమస్యలను దశలవారిగా పరిష్కరించా లని కోరారు.దీనికి స్పందిం చిన ఎమ్మెల్యే ఏలూరి కొత్తపాలెం గ్రామ సమగ్ర అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.గ్రామంలో సమస్యల పరిష్కారా నికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని వెల్లడిం చారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మా ణానికి చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామంలో విద్యుత్ లైన్ల పునరుద్ధరణ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతామన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ కోచింగ్

విశాలాంధ్ర – అద్దంకి : డీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ అభ్యర్థులకు ప్రభుత్వం ఉచిత ఆన్లైన్ కోచింగ్ అవకాశం కల్పించి నట్లు ఎంపీడీవో బి.సింగయ్య మంగళవారం తెలిపారు.కుల ధ్రువీకరణ పత్రం, టీటీసి మార్క్ లిస్ట్,టెట్ మార్క్ లిస్ట్,ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్బుక్ జిరాక్స్తో దరఖాస్తులను పూర్తి చేసి రెండు పాస్పోర్ట్ ఫోటోలను జత చేసి జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి బాపట్ల వారికి పంపించాలని ఎంపీడీవో కోరారు.పూర్తి వివరాలకు 9963633578 నంబర్ను సంప్రదించాలన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంగన్వాడీలో పోషణ పక్షోత్సవాలు

విశాలాంధ్ర – రేపల్లె : చిన్నారులకు పాలు, గుడ్డు, పోషక ఆహారంగా ఇస్తూ పిల్లల ఎదుగుదలకు,రాగి జావా అందించాలని సిడిపిఓ సుచిత్ర అంగన్వాడీ కార్య కర్తలకు, తల్లిదండ్రులకు విన్నవించారు.పోషణ పక్షోత్సవాలలో భాగంగా మంగళవారం రేపల్లె మున్సిపాలిటీలోని గురువు రోడ్ అంగన్వాడీ సెంటర్ నందు పాల్గొని తల్లుల్కు 1000 రోజుల సంరక్షణ గురించి అవగాహన కల్పించటం జరిగింది. కార్యక్రమంలో సూపర్ వైజర్ శివ జ్యోతి,అంగన్వాడీ కార్యకర్త అనిత,తల్లుల్లు పాల్గొన్నారు.

సోలార్ సిస్టంపై డ్వాక్రా సంఘాలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : గృహ సముదాయాలకు సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ అవసరాలు అందించు అంశమై డ్వాక్రా సంఘాలకు అవగాహన కార్యక్రమాని మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్లో ధ్రువ సోలార్ పవర్ వారు ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ పథకం ద్వారా 25 సంవత్సరాల సోలార్ లైఫ్తో నెలకు 360 సోలార్ యూనిట్లను ఉత్పత్తి చేయడం ద్వారా కరెంట్ బిల్లును ఆదా చేసుకోవచ్చని ధ్రువ సోలార్ పవర్ ప్రతినిధులు మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు.రూ.20వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తే సోలార్ సిస్టం ఇన్స్టాల్ చేస్తారని తదుపరి బ్యాంకు ద్వారా లోన్ రూ. 1.80వేలు మంజూరు చేస్తారన్నారు.45రోజులు తరవాత, రూ.78 వేలు సబ్సిడీ వస్తుందని ఈ పెట్టుబడి మొత్తాన్ని నెలసరి ఈఎంఐ వాయిదాల పద్ధతిలో చెల్లింపు చేయవచ్చన్నారు. మెప్మా సీయంయం సగ్రా సుబ్రహ్మణ్యం, మెప్మా సిబ్బంది,స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర – అద్దంకి : అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి బుధవారం పట్టణంలోని గానుగపాలెం సచివాలయంలో శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు.ఉదయం 72 మందికి సాయంత్రం 72 మందికి శిక్షణ ఉంటుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పారదర్శకంగా బదిలీలు చేయాలి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ సైనికులు సైనికుల సతీమణులకు ఉద్యోగ బదిలీల విషయంలో ప్రిఫరెన్షియల్ కేటగిరి కింద హోమ్ స్టేషన్కు దగ్గరగా బదిలీలు చేపట్టాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రిఫరెన్షియల్ కేటగిరి ప్రకారం తీసుకోకుండా సాధారణ బదిలీలుగా మాజీ సైనికులను సైనికుల భార్యలను పరిగణిస్తే,బోర్డర్లో విధులు నిర్వహిస్తున్న సైనికుడు దూరంగా ఉండటం ఇంటికి దగ్గరగా ఉండవలసిన సైనికుని భార్య కూడా దూరంగా బదిలీ అవ్వటం వలన సైనికుల కుటుంబాలలో అనేక సమస్యలు తలెత్తుతాయన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మనసుతో ఆలోచించి ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ సైనికులకు సైనికుల కుటుంబ సభ్యులకు బదిలీల విషయంలో ప్రిఫరెన్షియల్ కేటగిరి కింద మాత్రమే బదిలీలు చేయాలని కోరారు. గతంలో మాజీ సైనికుల నుంచి ఉపాధ్యాయులుగా రీ ఎంప్లాయ్ అయిన యూనియన్ సభ్యులు వైజాగ్ నావికా మాజీ సైనికులు విద్యాశాఖ మంత్రికి ఈ విషయంపై ఇచ్చిన అర్జీలను సానుకూలంగా తీసుకొని ఉపాధ్యాయుల బదిలీల విషయంలో మాజీ సైనికులకు సైనికుల కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర – చెరుకుపల్లి : చెరుకుపల్లి గ్రామ దేవత పోలేరమ్మ తిరునాళ్లు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానాన్ని ఆలయ అధికారులు, గ్రామ కమిటీ సభ్యులు సుందరంగా అలంకరించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. తెల్లవారు జాము నుండే భక్తులు తండోపతండా లుగా అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకుమలు సమర్పించుకు న్నారు. దేవస్థాన ప్రాంగణంలో కాపు సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు.మండు టెండలో గుడికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు కమిటీ సభ్యులు ఈ ఏర్పాటు చేయటం అభినందనీయమని భక్తులు అభినందించారు.మధు టింబర్ డిపో యజమాని అమ్మవారికి వెండి ఛత్రము, వెండి చీర, సింహాసనము సమర్పించారు. కాపు సంఘ సభ్యులు యేల్లెల రజినీకాంత్, తోట తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమం నిర్వహించిన డీఎంహెచ్వో

విశాలాంధ్ర – పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం చందోలు,ఇంటూరు,కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న ఏఎన్ఎంలు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆర్సిహె చ్లు, హెచ్ఎంఐఎస్లకు సంబంధించి నిర్వహించిన రిఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి వై.విజయమ్మ పాల్గొన్నారు.ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com బుధవారం 16 । ఏప్రిల్ । 2025

సచివాలయంలో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలోని వేటపాలెం పంచాయతీ సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేటపాలెం పంచాయితీలో నూతన రోడ్లు నిర్మించాలన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, ఇండ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీ, ఇతర సమస్యలు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం తహశీల్దార్ పార్వతి, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ రావు, చీరాల తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, పొగడదండ రవికుమార్, వేటపాలెం టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- నూతన ప్రహరీ గోడ ప్రారంభోత్సవం : వేటపాలెం మండలం రామన్నపేట పంచాయితీ రావూరిపేట గ్రామంలో చుండూరు ఆదిశేషమ్మ ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పరిచి నిర్మించిన ప్రహరీ గోడను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీరాల తెదేపా అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కన్నుల పండుగగా పోలేరమ్మ తల్లి తిరునాళ్లు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గ్రామ దేవత పోలేరమ్మ తిరునాళ్లు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పడితప్పు మధు దంపతులు అమ్మవారికి సమర్పించిన వెండి ఆభరణాలను అలంకరించడంతో అమ్మవారి రూపం దేదీప్యమానంగా విరాజిల్లుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో సాయంత్రం సిడిమానోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పురవీధులలో తిరుగుతున్న సిడిమానుకు భక్తులు హారతులు, పసుపు కుంకుమలు, పండిన పంటలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. మండల పరిధిలో ఎన్నో తిరణాలు జరుగుతుండగా అన్నిటి కంటే అత్యంత వైభవంగా అత్యంత ప్రజాదరణ కలిగిన తిరునాళ్లుగా పేరుపొందింది. రాత్రి ప్రబల ముందు ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించేందుకు మండల పరిధిలోనే కాకుండా పట్టణాల నుంచి కూడా వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై టి. అనిల్ కుమార్ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

అగ్ని ప్రమాదాల నివారణపై డెమో

విశాలాంధ్ర - రేపల్లె : అగ్ని ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను, ప్రమాదాలను ప్రజలకు పట్టణంలోనీ వివిధ సెంటర్లలో తిరుగుతూ అగ్నిమాపకశాఖ అధికారి వై. సాంబశివరావు ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర విపత్తు స్పందన అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని హొటల్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రధాన రహదారులు వద్ద కరపత్రములు పంపిణీ చేస్తూ అగ్నిమాపక సిబ్బంది స్థానిక రాజ్యలక్ష్మి సినిమా థియేటర్ సెంటర్లో నీటితో అగ్ని ప్రమాదాలను నివారించే చర్యలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డెమో నిర్వహించారు. రేపల్లె అగ్నిమాపక శాఖ అధికారి వై. సాంబశివరావు పర్యవేక్షణలో వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర- బాపట్ల : జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాల వలన తల్లికి, పుట్టే బిడ్డలకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను నిషేధించాలని, పూర్తిగా అరికట్టాలన్నారు. సరైన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. సరియైన వయసు రాకమునుపే వివాహాలు చేసినచో తల్లికి ప్రసవ సమయంలో ఇబ్బందులు, తల్లికిగాని, బిడ్డకుగాని ఆరోగ్యపరమైన, ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎవరు కూడా బాల్యవివాహాలను ప్రోత్సహించకూ డదని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలను గమనించిన యెడల జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. జిల్లా యంత్రాంగం సరియైన చర్యలు తీసుకుని వాటిని ఆపడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగు తుందన్నారు. పాఠశాలలో పిల్లలు డ్రాప్ ఔట్స్‌లను గమనించి, చర్యలు తీసుకోవాలని ఆయన అధికారు లకు సూచించారు. పాఠశాలలో, కళాశాలలోనూ విద్యార్థులకు బాల్యవివాహాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాల న్నారు. బాల్య వివాహలు చట్టరీత్యా నేరం అన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న వారు, చేసినవారు చట్టరీత్యా శిక్షార్హులని, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, చర్యలు తీసుకోబడతాయని ఇతరులకు ఈ విషయంపై అవగాహన ఏర్పడుతుందన్నారు. బాల్య వివా హాలపై పూజారులకు, ఇమామ్లకు, పాస్టర్లకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల వలన మహిళలు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటారని, వారు మానసిక స్థైర్యం కోల్పోతారని, వారికి కుటుంబ నిర్వహణపై అవగాహన ఉండదని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు గ్రామాల పరిధిలో గ్రామ కమిటీలు, మండల పరిధిలో మండల కమిటీలు, జిల్లా పరిధిలో జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. గ్రామ కమిటీల్లో సచివాలయ మహిళా పోలీస్ కన్వీనర్ గా వ్యవహరిస్తారన్నారు. గ్రామ కమిటీలో ఉన్న సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీలు, మండల పరిషత్ బడ్జెట్లో 15శాతం నిధులను అంగన్వాడి సెంటర్లకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, సర్వశిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, అన్ని మండల ఎంపీడీవోలు, ఎంఈవోలు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వేసవి ఎండలు ఎక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో పనులపై వచ్చే ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. పట్టణ పరిధిలోని గడియారస్తంభం కూడలి, మునిసిపల్ ఆఫీస్, మసీదు సెంటర్, రైల్వే స్టేషన్‌ల వద్ద మునిసిపల్ అధికారులు నూతనంగా ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ప్రారంభించారు. ముందుగా మంచినీటిని ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, టీడీపీ పార్టీ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్, యువ నాయకులు గౌరీ అమర్‌నాథ్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్ రావు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- కళావేదిక ప్రారంభోత్సవం : చీరాల కొత్తపేట ప్రసాద్ నగరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన యార్లగడ్డ శ్రీహరి కళావేదికను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ కళా వేదిక నిర్మాణం విద్యార్థులకు ఎన్నో విధాలుగా ఉపయోగాడుతుందన్నారు. ఇటువంటి అభివృద్ధి పనులు అభిలషణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోన రఘుపతికి ఘన స్వాగతం

- వైసీపీ పీఏసీ సభ్యులు ప్రకటించిన అనంతరం బాపట్లకు చేరుకున్న కోన
- రైల్వేస్టేషన్‌కు భారీగా వచ్చిన జనం
- బాపట్ల ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ సలహా మండలి సభ్యులుగా నియమితులై విదేశీ పర్యటన అనంతరం రైలుమార్గన బాపట్లకు చేరుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోన అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. బాపట్ల రైల్వే స్టేషన్‌కు పార్టీ విభాగాల నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చుతూ జెండాలతో ఘన స్వాగతం పలికి జై కోన అంటూ నినాదాలు చేశారు. పార్టీ నాయకులు పూలమాలలు బోకేలతో స్వాగతం పలికారు. అనంతరం రైల్వే స్టేషన్ ముందు ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ బీఆర్ అంబేద్కర్ అంటూ కోన నినాదాలు చేశారు. అనంతరం ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా రైల్వేస్టేషన్ నుంచి ద్విచక్రవాహనాల ర్యాలీతో పాతబస్టాండ్ నుంచి కొత్తబస్టాండ్ తిరిగి గడియారస్థంభం నుంచి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కోనకు పీఏసీ సభ్యులుగా నియమించటంపై పార్టీ క్యాడర్ హర్షం వ్యక్తం చేసింది. వైసీపీ క్యాడర్ బాపట్లలో కోన స్వాగత ర్యాలీ పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం తెచ్చింది. పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, కొక్కిలగడ్డ చెంచయ్య, కర్లపాలెం, బాపట్ల ఎంపీపీ యారం వనజ, చినపోతుల హరిబాబు, చల్లా రామయ్య, మీరాభి, దొంతిబోయిన సీతారామిరెడ్డి, చిక్కాల సాగర్, మార్పు బెనర్జీ, చింతల రాజశేఖర్, జోగి రాజా, అదే చందు, బడుగు ప్రకాష్, బొలిమేర అనీల్ తదితరులున్నారు.

ఆక్రమణ చెరలో బండి చెరువు స్థలం కబ్జా

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని నాలుగో వార్డులో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉన్న బండి చెరువు నేడు ఆక్రమణలకు గురై చెరువు మొత్తం పూడి పోయి చెరువు నామ రూపాలు లేకుండా ఉంది. ఆక్రమణలకు గురికావడంతో ఉన్న కొద్దిపాటి చెరువు మురుగు నీటితో దట్టమైన పిచ్చి మొక్కలు, గుర్రపు డెక్క, తూటికాడ, వ్యర్థ పదార్థాలతో నిండిపోయి చెరువు ఆనవాలే లేకుండా ఉంది. దాదాపు 50 సంవత్సరాలకు పైగా చెరువు నీరు చుట్టుపక్కల పట్టణ ప్రజలు ఉపయోగించుకుంటూ తమ యొక్క పశువులను ఇందులో శుభ్రంగా కడుక్కుని ఇంటికి తోలుకొని వెళ్తూ ఉండేవారు. అలాంటి బండి చెరువు నేడు ఆక్రమణలకుగురికావడంతో చుట్టుపక్కల ప్రజలు ఆక్రమించుకొని చెరువులోనే గృహాలు నిర్మించుకుంటూ ఉన్నారు. కొంతమంది ఈ చెరువును పూడ్చివేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగించేందుకు సన్నాహాలు చేస్తున్న క్రమంలో గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిలిపివేసి ఇళ్లకే పరిమితమయ్యారు. ఆక్రమణలకు గురైన బండి చెరువును మున్సిపల్ అధికారులు పరిరక్షించి చెరువులోని వ్యర్థపదార్థాలను, గుర్రపు డెక్క, దట్టమైన పిచ్చి మొక్కలను తొలగించి బండి చెరువును సంరక్షించాలని పట్టణ ప్రజలు, నిర్వాసితులు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.